

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ISO 9001:2015 Certified Service Organization    రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

2025    ఫిబ్రవరి నెల కాపీ

## నెలవారీ పత్రిక



Ari Vasavi Jagruti VJF
Dr. తిరివీధి వేణుగోపాల్
వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు






## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ICC ఆఫీసర్స్ మీటింగ్

వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో

## గరుకు స్థంభం ఏర్పాటు



మన సంస్థ యొక్క సోషల్ మీడియాను ఫాలో అవ్వండి

VASAVI JAGRUTI INTERNATIONAL



## వాసవి జాగృతి ఇంటర్నేషనల్

17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.

సంప్రదించవలసిన ఫోన్ నెం : 9281044599, 9281144599

VASAVI JAGRUTI INTERNATIONAL
Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥ చింతల శ్రీనివాస్ **



## VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

### ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి అమ్మవారి బిడ్డలమైన మేము నిస్వార్థ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కులాలతో, మతాలతో, ప్రాంతాలతో, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

**వాసవి గాయత్రి మంత్రం**

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

**వాసవి మూల మంత్రం**

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యాం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యై నమః

# VJI CHARTER GOVERNORS



**District V001J**
An. Alamuri Amarnadh



**Guntur District**
An. Ranga Ratnasri



**Anakapalli District**
An.Sreenadhu Venkata Madhava



**West Godavari District**
An. Srikakulapu Kali Krishna



**Visakhapatnam District**
An. Badam N.V.Kamala Sri



**East Godavari District**
An.Nagumalli Rajarao



**Kurnool District**
An. B. Shyam Sundar Gupta



**Prakasam District**
An. Sadu V. Praveen Kumar



**Chitoor District**
An. Grandhe Kanakaraj Manohar

## VJI COACHES



An. Potta Swapna



An. Thanguturu Sruthi



An. Narayanam Thulasi Swapna



An. Ranga Ratnasri



An. Nadella Sreenivasulu



An. Grandhi G.Praveen



An. Annavarapu Sanchitha

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు నిర్వహించిన మొట్ట మొదటి ICC ఆఫీసర్స్ మీటింగ్








వాసవి జాగృతి ఇంటర్నేషనల్ మొట్టమొదటి ICC మీటింగ్ హొటల్ లీలా గ్రాండ్ ఇన్, విజయవాడ నందు దిగ్విజయంగా 02-02-2025 న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr . తిరివీధి వేణుగోపాల్ గారు, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ నాగసూరి మురళి మోహన్ గారు, అడ్వైజర్, ICC ఆఫీసర్లు, గవర్నర్లు, క్యాబినెట్ సెక్రటరీలు, క్యాబినెట్ ట్రెజరర్లు, వైస్ గవర్నర్లు పాల్గొన్నారు.

2025 సంవత్సరమునకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సెక్రటరీ గా ఆర్యన్ నాదెళ్ల శ్రీనివాస్ గారు ఇంటర్నేషనల్ ట్రెజరర్ గా ఆర్యన్ Dr. సుంకు చంద్రశేఖర్ గుప్తా గారిని నియమించడం జరిగింది. ఇప్పటివరకు సంస్థలో చేసిన కార్యక్రమాల గురించి మరియు రాబోయే కాలంలో సంస్థ తరఫున చేయబోతున్న కార్యక్రమాల రూపకల్పన గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి క్లబ్ అనకాపల్లి, పరవాడ, వి మాడుగుల వారి పోడియం బ్యానర్స్ మరియు ఛార్టర్స్ అందజేశారు.















# VJI TRAINERS



An. N. R.C.S Nageswara Rao



An. Vutukuri Kiran Kumar



An.Nulu Mohankumar



An.S. Venkata Praveenkumar



An. Gudiguntla Revathi



An. Ranga Chandrasekhar



An.Kaleplli Gouri Shankar



An. Kolla Santhi



An. Dr.Pindukuru Vasavi Devi

## వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు వదువుకి మంగళసూత్రం అందజేశారు




వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు 3-2-25 న ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు గారు శ్రీమతి మధురవాణి గారి సహకారంతో వధువు చిరంజీవి లక్ష్మి సౌభాగ్యవతి నవ్య సాయి లక్ష్మి భవాని వరుడు వెంకట మణికంఠ గుప్తా ల వివాహం సందర్భంగా బంగారు మంగళసూత్రం, వెండి మెట్టెలు, చీర, పసుపు, కుంకుమ,పండ్లు, నల్లపూసలు మెదలగు వస్తువులు కాబోయే పెళ్లికూతురు కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ జిల్లా V001j గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమరనాథ్, శ్రీమతి వాణి కళ్యాణి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు మెడికల్ క్యాంప్ నిర్వహించారు





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నవరపు సంచిత గారు, తుమ్మల వెంకట సాయి నాగభూషణం గారు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.


## CLUB SUPPLIES









































Fridge Magnet
&Paper weight

**వివరాలు కావలసిన వారు సంప్రదించగలరు:**

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599,9281044599

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి అద్వర్యంలో గరుకు స్తంభం ప్రతిష్టాపన

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ V001J లోని వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో గరుకు స్తంభం ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమమునకు మన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.









ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ గారు, కేబినెట్ సెక్రెటరీ ఆర్యన్ అప్పన సాయిబాబు,కేబినెట్ ట్రెజరర్ వాకచర్ల ప్రశాంత్, మరియు డిప్యూటీ గవర్నర్ వనమ విశ్వేశ్వర రావు గారు తదితరులు ఈ కార్యక్రమములో పాల్గొనారు. శ్రీ దుర్గా విజయవాడ క్లబ్ చార్టర్ సెక్రెటరీ ఆర్యన్ మాలతి, చార్ట్ ర్ ట్రెజరర్ ఆర్యన్ మద్ది వెంకటలక్ష్మి సభ్యులందరి సహాయ సహకారాలతో చార్టర్ ప్రెసిడెంట్ ఆర్యన్ రాధాగుప్తా గారు సత్యనారాయణపురంలోని శ్రీ సత్య వెంకట వేంకటేశ్వర శర్మ గారి గోశాల నందు భీష్మ ఏకాదశి మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం దిగ్విజయంగా చేయడం జరిగింది.

# Registrations & Permissions






















**All birds find shelter during a rain. But eagle avoids rain by flying above the clouds.**

**Problems are common, but attitude makes the difference.**

**-A.P.J. Abdul Kalam**

## వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారి ఫిబ్రవరి నెల V³ బిజినెస్ గ్రూప్ మీటింగ్







వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారి ఆధ్వర్యంలో V³ గర్తపురి బిజినెస్ గ్రూప్ మీట్ ద్వారా 1.8 కోట్ల వ్యాపార లావాదేవీలను విజయవంతంగా సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ విజయం అందరితో పంచుకోవడానికి సంతోషిస్తున్నాము. ఈ విజయం V³ గర్తపురి బిజినెస్ గ్రూప్ యొక్క కృషి మరియు అంకితభావానికి నిదర్శనం.

## వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ వారి ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు








వాసవిజాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ వారి ఆధ్వర్యంలో వసంతపంచమి సందర్భంగా పైపులరోడ్ లో శ్రీ కృష్ణవేణి స్కూల్ లో ఉన్న శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపి తదనంతరం స్కూల్ పిల్లలకి బిస్కెట్ పాకెట్స్ పంచిపెట్టటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్లబ్ సీనియర్ సభ్యులు అరవపల్లి ప్రసాద్ గారు మరియు క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# రథసప్తమి

మృగశిర నక్షత్రం తో కూడిన మాసం మార్గశిర లేక మార్గశీర్షం ఈ మార్గశీర్షమాసం అన్నీ మాసాల్లో కెల్లా ప్రత్యేకమైనది. విష్ణు మాగ శుద్ధ సప్తమి నాడు వచ్చే పర్వదినం రథసప్తమి. ఇది ముఖ్యంగా సూర్య భగవానుని ఆరాధించే పండుగ సూర్యుడు ఉత్తరాయన దిక్కునకు మళ్లించే రోజు.



ఈ పర్వదినాన కుటుంబంలోనే వారందరూ తెల్లవారుజామునే నిద్రలేచి కాల కృత్యాలు తీర్చుకొని జిల్లేడు ఆకులు భుజాల మీద తల పైన పెట్టుకుని

**"జననీ త్వంహి లోకానాం సప్తమీ సప్తసప్తికే,**
**సప్తమ్యా హ్యదితే దేవి నమస్తే సూర్యమాతృకే"**

అనే మంత్రంతో స్నానం చేయాలి. సూర్యుడికి ఆర్ఘ్యమివ్వాలి. సూర్యుడికి ఆర్ఘ్యమిస్తే అష్టైశ్వర్యాలు ఇస్తాడు. జిల్లేడు ఆకుని అర్కపత్రమంటారు. అది సూర్యునికి ఎంతో ఇష్టమైంది. తులసికోటని పసుపు, కుంకుమలతో అలంకరించి, తులసి కోట ముందు ముగ్గులు పెట్టాలి. సూర్యబింబం, ఏడు గుర్రాలు,ఏక చక్రంతో బొమ్మ ముగ్గు లో గీయాలి. ముగ్గు మీద గొబ్బి పిడకలు కుంపటిగా అమర్చి దానిమీద గిన్నెలో అన్న పాయసం వండాలి. కొత్త గిన్నెకు పసుపు రాసి, బొట్టు పెట్టి, ఆవుపాలలో కొత్త బియ్యం,పట్టిక బెల్లం పొడి, ఏలకుల పొడి, నెయ్యి వేసి చక్కగా ఉడికించాలి. పాలు మూడుసార్లు పొంగాలి. అలా పాలు పొంగితే ఆ ఇంట్లో సిరిసంపదలు పొంగిపొర్లుతాయి. చిక్కుడుకాయలకి చీపురు పుల్లలు గుచ్చి చేసిన రథం ముగ్గులో పెట్టి,పదిహేను చిక్కుడు ఆకులు పరచి అందులో ఉడికించిన పాయసం వడ్డించాలి. వాటిలో అగ్ని హోత్రుడికి అయిదాకులు అర్పించాలి. తులసి అమ్మవారికి అయిదు మిగతా అయిదు సూర్య భగవానునికి నివేదించాలి.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు మొట్టమొదటిగా గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడు క్లబ్బులు శ్రీ దుర్గా విజయవాడ, శ్రీ ధనలక్ష్మి విజయవాడ, శ్రీ లక్ష్మి విజయవాడ సభ్యుల సమ్మేళనం పియస్ టీ మరియు క్లబ్ సభ్యులు పాల్గొనడం జరిగింది.























## STATUES















విగ్రహాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599,9281044599

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి విదేశీ యాత్ర






వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాల కార్యక్రమాలు, వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు గడిచినటువంటి తొమ్మిది నెలల కాలంలో అత్యంత అద్భుతంగా, ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించి అందరి మన్ననలు పొందామని భావిస్తున్నాము. ఈ కార్యక్రమాల్లో భాగంగా మన సంస్థ ఆశయాల్లో ముఖ్యమైనది స్నేహం. స్నేహపూర్వక మైనటువంటి వాతావరణాన్ని కల్పించాలనే సదుద్దేశంతో అనేక కార్యక్రమాలు సంస్థలో రూపకల్పన చేయడం జరిగింది. ఈ స్నేహాన్ని పెంపొందించుకునే కార్యక్రమంలో భాగంగా ఆహ్లాదకరమైన విదేశీ యాత్ర కార్యక్రమాన్ని డిజైన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నాలుగు రోజులు పాటు మలేషియా యాత్రను 56 మంది సభ్యులతో చక్కటి ప్లానింగ్ తో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విదేశీ యాత్రను దిగ్విజయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 9 వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఐదు రోజులు పాటు థాయిలాండ్ విదేశీ యాత్రను చక్కటి ప్లానింగ్ తో డిజైన్ చేయడం జరిగింది. ఈ విదేశీ యాత్రలో తప్పనిసరిగా భార్యాభర్తలిద్దరూ పాల్గొనేలా చేస్తూ వారి వైవాహిక జీవితంలో ఈ విదేశీ యాత్ర ఒక మరుపురాని జ్ఞాపకంగా మిగిలిపోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగింది. చాలామందికి విదేశాలకు వెళ్లాలి అక్కడ ఎంజాయ్ చేయాలని ఉంటుంది కానీ భాషా సమస్య వల్ల కానీ అక్కడ ఎలా వసతులు ఏర్పాటు చేసుకోవాలి అనే ఆలోచన లేక డబ్బు ఉన్నా సరే వెళ్లలేనటువంటి పరిస్థితిలో చాలామంది సభ్యులు ఉంటారు. ఇలా గ్రూపుగా అందరం కలిసి వెళ్లడం వలన ఈ సమస్యను అధిగమించి అందరూ చక్కటి స్నేహపూర్వకమైనటువంటి వాతావరణంలో ఒక విదేశీ యాత్రకు వెళ్లి వచ్చాము అన్న సంతృప్తితో ఉండడానికి అవకాశం ఉన్న ఈ థాయిలాండ్ పరిమిత రిజిస్ట్రేషన్ లతో నిర్వహిస్తున్న ఈ విదేశీ యాత్రకు ప్రతి సభ్యులు కుటుంబంతో కలిసి రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు రూపొందించి నిర్వహిస్తున్న సేవ కార్యక్రమాలు



గుప్పెడు బియ్యం



పల్లెకు పోదాం ఛలో ఛలో



విందు వినోదం



స్వచ్ఛభారత్




సహకారి (వడ్డీ లేని రుణాలు)




సామూహిక కళ్యాణమస్తు



వాసవి వ్యాపార వికాస్




ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్



















# మహాశివరాత్రి

మాఘ మాసంలో వచ్చే బహుళపక్ష చతుర్దశినాడు (అనగా అమావాస్యకు ముందు వచ్చే కృష్ణ చతుర్దశి ని) శివరాత్రిగా జరపవలెనని శాస్త్ర నిర్ణయమైనది.




ఈరోజు సూర్యోదయానికి పూర్వమే లేచి తల స్నానం చేసి ఇంట్లో పూజ కార్యక్రమాలు ఆచరించి, చతుర్దశి తిథినంతా నిరాహారుడై ఉపవాసం చేయాలి. తరువాత శివాలయమునకు వెళ్లి స్వామివారిని మారేడు దళాలతో భక్తి శ్రద్ధలతో పూజించి అభిషేకం చేయించాలి. శివుడు అభిషేక ప్రియుడు. శక్తి కలిగిన వారు రుద్రాభిషేకం మహన్యాస పూర్వకంగా గాని, లేక లఘున్యాస పూర్వకంగా కానీ చేయవచ్చును. మహాశివరాత్రి నాడు శివ కళ్యాణం తిలకించి, లింగోద్భవకాలం వరకు జాగరణ చేసి, లింగోద్భవం జరిగిన తరువాత పూజ నిర్వహించి, తరువాత శివ పంచాక్షరి మంత్రంతోగాని, లేక శివపురాణం వినుచు జాగరణ చేసిన శివానుగ్రహం తప్పక కలుగునని ప్రతీతి.

లోకశ్రేయస్సుకోసం శివుడు ధరించిన అగ్నిస్తంభమే మొట్టమొదటి శివలింగం. అది ఆవిర్భవించిన స్థలం అరుణాచలంగా ప్రసిద్ధిని పొందింది. శివుడు బ్రహ్మ విష్ణువులకు స్వరూపంతో అగ్నిస్తంభము నుండి దర్శనం ఇచ్చి వారితో ఇలా అన్నాడు.

**దినమేతత్ తతః పుణ్యం భవిష్యతి మహత్తరమ్ !**

**శివరాత్రిరితి ఖ్యాతా తిథిరేషా మమప్రియా !!**

ఈ దినము మహత్తరమైనది, పుణ్యదినం, శివరాత్రిగా పిలవబడుతుంది.

## వాసవి జాగృతి క్లబ్ నవనంది వారి అల్పాహారం సేవా కార్యక్రమం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆద్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ నవనంది వారు శ్రీశైలం పాదయాత్ర చేయు భక్తులకు అల్పాహారం మరియు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.




ఈ కార్యక్రమంలో ఆర్యన్ సుంకు చంద్రశేఖర్ గుప్తా గారు, జిల్లా కార్యదర్శి ఆర్యన్ మల్లిపెద్ది నాగరాజు, క్లబ్ అద్యక్షులు జొన్నలగడ్డ కుమార్, కార్యదర్శి ఆర్యన్ కూరకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు ఆర్యన్ వల్లం కొండ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆద్వర్యంలో పలు జిల్లాలో సేవ కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ చందా ఫామిలీస్ వారు గోసేవా కార్యక్రమం మరియు చీర పంపిణీ చేశారు.




వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు పాఠశాలలో బిస్కెట్స్ పంపిణీ చేశారు

## కళ్యాణమస్తు




ఆర్యవైశ్య యువతీ యువకుల వివాహాల నిమిత్తం మీడియేటర్లతో సంబంధం లేకుండా రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు వాసవి జాగృతి కళ్యాణమస్తు అనే వాట్సాప్ గ్రూపును క్రియేట్ చేశారు.

ఆర్యవైశ్య యువతీ యువకుల తల్లిదండ్రులను ఆ గ్రూపులో జాయిన్ చేసి వారు ప్రతి శనివారం ఆదివారం గ్రూపులో వారి పిల్లల యొక్క బయోడేటాలు ఫోటోలు పోస్ట్ చేస్తూ వారి పిల్లల యొక్క వివాహాల విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదని ఉద్దేశంతో ఈ గ్రూపు ద్వారా ముందుకు సాగుతుంది.

ఈ గ్రూపులో ఉన్నటువంటి సభ్యులందరూ చాలా చక్కటి క్రమశిక్షణతో వారి పిల్లల యొక్క బయోడేటాలు ఫోటోలు పెడుతూ గ్రూప్ చైర్మన్ ల ఆదేశాలను పాటిస్తూ గ్రూప్ యొక్క క్రమశిక్షణ దెబ్బతినకుండా చాలా మంచి విధి విధానాలతో ఆ గ్రూపు దిగ్విజయంగా సాగుతుందని గర్వంగా తెలియజేస్తున్నాము. ఇప్పటివరకు ఈ గ్రూపులో ఉన్నటువంటి సభ్యుల ద్వారా 14 మంది యువతీ యువకులకు వివాహాలు కుదిరి కుదిరాయని సంతోషంగా తెలియజేస్తున్నాము. వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు వాసవి జాగృతి కళ్యాణమస్తు అనే వాట్సాప్ గ్రూప్ ను ఇలా క్రమశిక్షణగా నిర్వహిస్తున్నందుకు పలువురు అభినందనలు తెలియజేశారు.

## కళ్యాణమస్తు 2nd లైఫ్





ఆర్యవైశ్య యువతీ యువకుల్లో ఏదైనా కారణాలతో విడాకులు తీసుకున్నటువంటి జంటలకు భర్త గాని భార్య గాని స్వర్గస్తులయితే వారికి పునర్వివాహం చేసుకోవాలని ఆలోచన ఉంటే అటువంటి వారందరికీ వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు వాసవి జాగృతి కళ్యాణమస్తు 2nd లైఫ్ అనే పేరుతో వాట్సాప్ గ్రూప్ ని క్రియేట్ చేశారు.

ఈ గ్రూపులో 500 మంది సభ్యులు జాయిన్ కావడం జరిగింది. ఆ గ్రూపు ద్వారా పునర్వివాహం చేసుకోవాలనే వారు ప్రతి శనివారం ఆదివారం వారి యొక్క బయోడేటాలు ఫోటోలు గ్రూపులో పోస్ట్ చేసుకొని మిగిలిన వారి యొక్క బయోడేటాలు మిగిలిన ఐదు రోజులు చూస్తూ వారికి నచ్చిన సంబంధాలను వారు మాట్లాడుకోవడం జరుగుతుంది.

ఈ గ్రూపు ద్వారా అనేక మందికి పునర్వివాహం జరిగి వారి వైవాహిక జీవితాన్ని కొత్తగా ప్రారంభించడం జరిగింది. ఈ గ్రూపును చాలా చక్కటి క్రమశిక్షణతో నిర్వహిస్తున్నాము సభ్యులు కూడా చక్కగా సహకరిస్తున్నారు ఎటువంటి కమిషన్ లేకుండా వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు ఆర్యవైశ్య యువతీ యువకుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారి వివాహాలను నిమిత్తం సపోర్ట్ చేస్తున్న వాసవి జాగృతి ఇంటర్నేషనల్ నాయకులకు హృదయపూర్వక అభినందనలు సంతోషంగా తెలియజేస్తున్నాము.

## సామూహిక కళ్యాణమస్తు





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు నమ్మకం బాధ్యత భరోసా అనే విధానాలతో ముందుకు సాగుతుంది. సమాజంలో కష్టాల్లో ఇబ్బందుల్లో ఉన్న వారికి నమ్మకమైన సేవలు అందిస్తూ బాధ్యతగా ఉంటూ మేమున్నాము అనే భరోసాని కల్పిస్తూ మంచి స్వచ్ఛంద సేవా సంస్థగా కొద్దికాలంలోనే గుర్తింపు పొందింది. ఈ సంస్థ ద్వారా దాతల సహకారంతో పేద ఆర్యవైశ్య యువతకి వివాహ నిమిత్తం సహకారాన్ని సహాయాన్ని అందించాలనే సదుద్దేశంతో మన ముందుకు తీసుకొచ్చిన అద్భుతమైన ప్రతిష్టాత్మకమైన పథకమే కళ్యాణమస్తు.

ఈ కళ్యాణమస్తు అనే పథకం ద్వారా పేద ఆర్యవైశ్య అమ్మాయికి వివాహం చేయాలనే తల్లిదండ్రులకు స్థానిక క్లబ్ ప్రెసిడెంట్, గవర్నర్, ఐసీసీ ఆఫీసర్ల రికమండేషన్తో అప్లికేషన్ పంపిస్తే ప్రతి సంవత్సరం దాతల సహకారంతో సామూహిక వివాహాలు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.


ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో ఎంత మంది దాతలు అయితే ముందుకు వచ్చారో అన్ని అప్లికేషన్లు విడుదల చేయడం జరుగుతుంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనేవారు ఎవరైతే ముందు అప్లికేషన్ పెట్టుకుంటారో వారికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి శ్రావణమాసంలో అన్ని వసతులు సమకూరుస్తూ ఒకే వేదికపై సామూహికంగా వివాహాలు చేయడం జరుగుతుంది. ఏ దాతయితే 25 వేల రూపాయలు అందజేస్తారో ఆ మొత్తంలో ఆ పెళ్లికూతురుకు మంగళసూత్రం, కాలికి మెట్టెలు, తలంబ్రాలు చీర, వివాహ సామాగ్రి, పంతులుగారు, 50 మందికి భోజనాలు, వేదిక అన్ని ఏర్పాటు చేసి మేళతాళాల మధ్యన సామూహికంగా వివాహ కార్యక్రమాలు నిర్వహించడం ఈ కళ్యాణమస్తు పథకం ద్వారా జరుగుతుంది. కావున ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలనుకునేవారు తప్పకుండా మీ స్థానిక క్లబ్బు నాయకులను గాని, జిల్లా నాయకులు గాని, ఇంటర్నేషనల్ నాయకులు గానీ సంప్రదించగలరు.

## చిన్న కథ



ఒక రాజు ఒక సన్యాసికి బంగారు కత్తెర ను బహుమతిగా ఇవ్వబోగా వద్దని ఒక సూదిని ఇవ్వమని కోరాడట. రాజు నుండి సన్యాసి సూదిని తీసుకుంటూ కత్తెర వద్దని ఎందుకన్నానంటే దానికి విడదీసే స్వభావం ఉంది. సూదికి కలిపే స్వభావం ఉంది. ఈ రోజుల్లో మనుషులకు కావలసింది కత్తెర కాదు సూది. మిత్రమా!

## సక్సెస్




- సక్సెస్ అనేది ఊరికే రాదు
- కన్నీళ్లు పెట్టుకోవాలి
- కష్టాలు ఎదుర్కోవాలి
- బాధను తట్టుకోవాలి
- మనసుకు గాయాలు కావాలి
- గుండె మాటలకు ముక్కలు అవ్వాలి
- బంధాలను కోల్పోవాలి
- ఎదురు దెబ్బలు తినాలి - సహనంతో మెలగాలి
- గుణపాటాలు నేర్చుకోవాలి - అనుభవ పాఠాలు దిద్దుకోవాలి
- ప్రతిక్షణం నీతో నువ్వు యుద్ధం చేయాలి

# వాసవిజాగృతిఇంటర్నేషనల్

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి సేవా కార్యక్రమాలు



ఇడ్లీ పంపిణీ



కూరగాయలు పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ



నోట్ బుక్స్ పంపిణీ



అన్నదాన కార్యక్రమం



టిఫిన్స్ పంపిణీ



మందులు పంపిణీ



శివలింగాలు తయారీ



నోట్ బుక్స్ పంపిణీ



గోధుమ రవ్వ ఉప్మా పంపిణీ



టిఫిన్స్ పంపిణీ




పూజా ద్రవ్యములు సమర్పించారు




అన్న ప్రసాద వితరణ



ఇడ్లీ పంపిణీ



డ్రైఫ్రూట్స్ పంపిణీ



స్టీల్ ప్లేట్స్ పంపిణీ




అరటి పండ్లు పంపిణీ



బన్స్ పంపిణీ



టి పంపిణీ




బిస్కెట్స్ పంపిణీ



గుప్పెడు బియ్యం కార్యక్రమం



పారాయణం పుస్తకాలు పంపిణీ



దారాల కిట్టు పంపిణీ



అన్నదాన కార్యక్రమం



ప్రసాద వితరణ



వాటర్ బాటిల్స్ పంపిణీ




అన్నదాన కార్యక్రమం

## జీవితాన్ని మెరుగుపరిచే పది అలవాట్లు!

- వ్యాయామం - 1 గంట
- టీ లేదా కాఫీ - 2 కప్పులు
- నీరు - 3 లీటర్లు
- భోజనాలు - 4 ప్రతిరోజూ
- పండ్లు - 5 ప్రతిరోజూ
- పాటలు - 6 ఇష్టమైనవి
- నవ్వు - 7 నిమిషాలు
- నిద్ర - 8 గంటలు
- పుస్తక పఠనం - 9 పేజీలు
- ధ్యానం -10 నిమిషాలు



## ఆవుపాలతో ఆరోగ్యము



- ఆవు పాలు మధురంగా సమశీతోష్ణంగా ఉంటాయి. దేహపుష్టి, జ్ఞాపక శక్తిని కలిగిస్తాయి.
- ఆవు పాలు సర్వరోగ నివారిణి వీటిలో ఏ, బి, సి, డి విటమిన్లు ఉన్నాయి.
- ఆవు పాలలో కొవ్వు పదార్థం తక్కువగా ఉంటుంది.
- రోజు రాత్రిపూట ఒక గ్లాసు ఆవు పాలు తాగితే, పగలంతా మనం చేసే శ్రమ హరించి మరుసటి రోజుకి శక్తిని ఇస్తాయి.
- ఆవు పాలు వృద్ధాప్యాన్ని దూరంగా ఉంచుతుంది.
- ఆయుష్షును పెంచుతాయి.
- వీటిని చిన్నప్పటినుంచి పిల్లలకు అలవాటు చేయడం చాలా మంచిది.

## మహాశివరాత్రి సందర్భంగా పలు జిల్లాలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు






వాసవి జాగృతి క్లబ్ అజిత్ సింగ్ నగర్ వారు పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ వారు  ప్రసాద వితరణ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు పూజలు చేసి అన్నప్రసాద వితరణ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి వారు పూజలు చేసి 1000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.








వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ  వారు శివరాత్రి సందర్భంగా ప్రసాద వితరణ చేశారు.








శివరాత్రి వేడుకలో భాగంగా వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారి ఆధ్వర్యంలో 2000 మందికి అల్పాహారం మరియు మజ్జిగ పంపిణీ సేవా కార్యక్రమం చేశారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యే, శ్రీ మాత్రే నమోనమ:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాథ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు ఆత్మరక్షణకై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రధాయిని.



భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్ధనను మన్నించి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్టి అనే వైశ్యరత్నానికి మణివలే వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్టిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్ధేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్టి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు

మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగ్గనట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్ముల్ని వెళ్ళిపొమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పనిలేదు. సాక్షాత్తు



ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందదానికి దశరధ మహారాజు పుత్రకామేష్ఠి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక

ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్ఠి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని



దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందు తున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక పూజలు చేసారు. 11వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరా చార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్ష త్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అంద చందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.





కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ



యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిథ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధులు యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన

ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడు సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభీష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని




పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చెప్పుకున్నారు. 612 గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని 102 గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు



గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై,



వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి 612 గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము


తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని



కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో పాటు అగిప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది.  దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనం తో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని



గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది.



అంతేకాక ఈ 102 గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్ధం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.



వ్యాసకర్త : An.VJF* తిరివీధి వరలక్ష్మీ